VISION BHARATH REPORTER
విభారె
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత నాలుగు సంవత్సరాల నుండి వెలువడుతున్న "విభారె" తెలుగు దిన పత్రికకు కర్నూలు జిల్లాలోని అన్ని మండలాల వారీగా అనుభవజ్ఞులైన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు వెంటనే సంప్రదించగలరు.
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్.
MOBILE:
9494498787,9440232308.

# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY




PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి బుధవారం 16-08-2023 సంపుటి : 04 సంచిక : 306 పేజీలు : 8 వెల : రూ 3-00

# నిరుపేదలు గెలిచే వరకూ..



బతుకులు బాగుపడే వరకు యుద్ధం చేస్తా
ఇచ్చిన హామీలు నెరవేర్చాం
పేదల ఇళ్లను అడ్డుకోవడం కూడా అంటరానితనమే
సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా పయనం
జాతీయ జెండా ఆవిష్కరించి సందేశం ఇచ్చిన సిఎం జగన్



విజయవాడ,ఆగస్టు15( విభారె న్యూస్ : ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు సమగ్రాభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా ఎపి ముందుకు సాగుతోందని సిఎం జగన్ అన్నారు. వివిధ రంగాల్లో గట్టి పునాదులు వేస్తున్నామని అన్నారు. పేదలు గెలిచే వరకూ వారి బతుకులు బాగుపడే వరకు యుద్ధం చేస్తామని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. పాలనలో ఏ సర్కారు చేయని మార్పులు చేశామన్నారు. 98.5 శాతం వాగ్దానాలు అమలు చేశామని చెప్పారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈక్రమంలోనే ఏపీ సీఎం జగన్ మోహన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించిన తర్వాత సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమాన్ని వివరిస్తూ శకటాల ప్రదర్శన కొనసాగింది. అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి సిఎం జగన్ ప్రసంగించారు. పేదలు చదివే బడులను పాడుబడేలా చేయడం అంటరానితనం కిందకే వస్తుందని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. సామాన్య, మధ్య తరగతి ప్రజలు ఇంగ్లీషులో చదువుకోవద్దని గొడవ చేయడం, పేదలు వైద్యం చేయించుకునే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత సేవలు అందకుండా చేయడం కూడా అంటరానితనం కిందకే వస్తుందని అన్నారు. మెనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా తీసుకొని అన్ని హామీలను నెరవేర్చామని చెప్పారు. విద్యా వ్యవస్థలో పలు సంస్కరణలు అమలు చేస్తున్నాని, నాడు – నేడుతో 45 వేల ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామన్నారు. గవర్నమెంట్ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం, మూడో తరగతి నుంచే స్జబెక్ట్ టీచర్ విధానం అమలు చేశామని చెప్పుకొచ్చారు. ఎనిమిదో తరగతి పిల్లలకు ట్యాబ్ లు అందజేస్తున్నామన్నారు. భోజనం, వసతి ఖర్చుల కోసం రూ.20 వేల వరకు వసతి దీవెన.. రోజుకో మెనూతో పౌష్టికాహారం అందజేస్తున్నామని వెల్లడించారు. డిగ్రీ స్థాయిలో వంద శాతం ఫీజు రీయంబర్స్ మెంట్, ట్రిపుల్ ఐటీల్లో పెండింగ్ లో ఉన్న 3295 టీచింగ్ పోస్టుల భర్తీ చేసామన్నారు. వైద్య శాఖలో ఏకంగా 53 వేల 126 పోస్టులు, రాష్ట్రం 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు, 108, 104 సేవల కోసం కొత్తగా 1514 వాహనాలు కొనుగోలు చేసినట్లు స్పష్టం చేశారు. పేదలకు ఇళ్లు ఇవ్వకూడదని అడ్డుకోవడం, అవుతుందన్నారు. .

# నంద్యాల ఎస్పీ కె. రఘువీర్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :- . నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి కి ఇంటెలిజెన్స్ విభాగం నందు 2021 సంవత్సరం నందు చేసిన సేవలకు గుర్తుగా ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ ఎంపికైన సందర్భంగా 77 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల యందు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి చేతుల మీదుగా విజయవాడ నందు ఇండియన్ పోలీస్ మెడల్ ను అందుకోవడం జరిగింది. ఎస్పీ రఘువీర్ రెడ్డి



ఐపీఎస్ అవార్డు అందుకున్న సందర్భంగా నంద్యాల పోలీసు శాఖ అధికారులు అభినందనలు తెలిపారు.

# మాజీ సైనికుల సేవలు ఈ సమాజానికి ఎంతో అవసరం

## న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి



మాజీ సైనికులకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జాతీయ జెండా ఆవిష్కరించిన తర్వాత ఆయన మాట్లాడుతూ మాజీ సైనికోద్యోగులు దేశభక్తికి మారుపేరు అని పేర్కొన్నారు. ఈరోజు భారతీయులు నిర్భయంగా జీవించగలుగుతున్నారంటే అనేక మంది వీర జవాన్ల ప్రాణ త్యాగ ఫలితమే అని ఆయన గుర్తు చేశారు. మాజీ జవాన్లు తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని, వారి సేవలు ఈ సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు.మాజీ సైనికులు ఎలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టినను వారికి తమవంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు

ఆళ్లగడ్డ :: ఆగస్టు 15: విభారె న్యూస్:: 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆళ్లగడ్డ పట్టణంలోని బాలాజీ వీధిలో మాజీ సైనికో ఉద్యోగుల కార్యాలయం నందు ఎక్స్ సర్వీస్ మెన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉత్సవానికి న్యాయవాది విజయభాస్కర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.



# జిల్లాలో ఘనంగా 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జిల్లా ఇంఛార్జి మంత్రి అంజాద్ బాషా



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :-జిల్లాలో పీఎస్ సి,అండ్ కెవిఎస్ సి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం 77వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వేడుకగా... కన్నుల పండువగా జరిగాయి. ఈ వేడుకలలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనారిటీ సంక్షేమ శాఖా మంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి అంజాద్ బాషా ముఖ్య అతిథిగా జాతీయ పతాకావిష్కరణ గావించి రాష్ట్రీయ సెల్యూట్ చేశారు. ఈ వేడుకల్లో పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, స్థానిక ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూర్ ఆర్ధర్, మార్క్ ఫెడ్ చైర్మన్ పిపి నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ మండలి చైర్మన్ వంగాల భరత్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, ఏఎస్పీ వెంకట రాముడు, డిఆర్ఓ పుల్లయ్య పట్టణానికి చెందిన ప్రముఖులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈ సదర్భంగా జిల్లా కలెక్టరు డా.మనజిర్ జిలాని సమూన్,ఏఎస్పీ వెంకట రాముడులతో కలిసి పెరేడ్ మైదానాన్ని జిల్లా ఇంఛార్జి మంత్రి పరిశీలించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జిల్లాలో అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు జిల్లా ఇంఛార్జి మంత్రి అంజాద్ బాషా సందేశమిస్తూ ఈ జిల్లాలో పుట్టి పెరిగి ఈ ప్రాంత ప్రజల్లో స్వాతంత్రోద్యమ స్ఫూర్తి కలిగించిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, గోసాయి వెంకన్న, వడ్డే ఓబన్న, నంద్యాల కాదర్ బాద్ నర్సింగరావు, ఆంధ్రతిలక్ గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, యాళ్ళూరి స్వామిరెడ్డి, పెండేకంటి వెంకటసుబ్బయ్య, బివి సబ్బారెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, గామాగో వంటి మహనీయులందరికీ ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన 6 వేల 288 అర్జీలలో 4 వేల 851 సమస్యలను నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కారం అయ్యాయి. . గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని శాసనసభ్యులు సచివాలయాల వారీగా ఇంటింటికి వెళ్లి స్థానిక సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం రూ.20 లక్షల నిధులను మంజూరులో భాగంగా జిల్లాలో ఇప్పటివరకు 1088 పనులు మంజూరు చేసి 7 కోట్ల 42 లక్షల రూపాయలతో 274 పనులు పూర్తి చేసామన్నారు.అనంతరం వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు, ఉద్యోగులకు అతిధులు ప్రశంషా పత్రాలు అందచేశారు. అంతకుముందు డిఆర్డిఏ, డ్వామా, ఎస్సీ కార్పొరేషన్, హౌసింగ్ , వ్యవసాయం స్త్రీసంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా, గిరిజన సంక్షేమం, వైద్య ఆరోగ్యం, ఉధ్యానం, రవాణా, సూక్ష్మ సేద్యం, సివిల్ సప్లైస్,అగ్నిమాపక తదితర శకటాలను ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నాయి. అలాగే సంబంధిత శాఖలు ప్రదర్శించిన ఎక్సిబిషన్ స్టాళ్లను అతిధులు సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించిన పాఠశాల విద్యార్థులకు, శకటాల ప్రదర్శనకు బహుమతులు అందచేశారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం

నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :- నంద్యాల జిల్లాలో పీ ఎస్ సీ. అండ్ కె వి ఎస్ సి. ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో మంగళవారం 77 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల యందు వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ఉద్యోగులకు అతిథులకు ప్రశాంషా పత్రాలు జిల్లా ఇన్చార్జి మంత్రి అంజాద్ బాషా. కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్. చేతుల మీదుగా ప్రశంషా పత్రాలను అందజేశారు. నంద్యాల మున్సిపాలిటీలో అరు మందికి ఉత్తమ సేవ ప్రశంషా పత్రాలను



మంత్రి అంజాద్ బాషా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ చేతుల మీదుగా ప్రశంషా పత్రాలు అందుకున్నారు . నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి ఉత్తమ సేవ ప్రశంషా పత్రం అందుకున్న సందర్భంగా పలువురు అభినందించారు.

# సంపాదకీయం

బుధవారం 16-08-2023

## ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి !

ఏటా స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటున్నా..గంభీరమైన ఉపన్యాసాలు ఇస్తున్నా దేశం గురించి నేతలు ఆలోచిస్తున్నారా అన్న అనుమానం కలుగుతోంది. ఎందుకంటే నానాటికి తీసికట్టు నాగం భొట్లు అన్న చందంగా పరిస్థితితి తాయరవుతోంది. దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత స్వాతంత్ర్య ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మువన్నెల జెండా రెపరెపలాడింది. ఆకాశాన్ని ముద్దాడుతుందా అన్న రీతిలో త్రివర్ణ పతకాలు ఎగురవేశారు. ప్రజలంతా తమవంతుగా దేశభక్తిని చాటారు. నేతలు కూడా జెండాలు ఆవిష్కరించారు. ఊరూవాడా త్రివర్ణపతాకం ఎగిరింది. ప్రజలు ఉత్సాహంగా ఉత్సవాల్లో పాల్గొని ఐక్యతను చాటారు. మనమంతా ఒక్కటే అని చాటారు. ఇదే సందర్భంలో మనం మనదేశ పురోగతిపై మననం చేసు కోవాలి. నేతలంతా ఆత్మవిమర్శ చేసుకోవాలి. మళ్లీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా చేస్తున్న ప్రయత్నాలు ఎందుకో చెప్పాలి. ప్రస్తుతం ప్రపంచంలో వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ కూడా ఒకటిగా ఉందన్న కితాబులతో ఉప్పొంగి పోకుండా క్షేత్రస్థాయి పరిశీలనలతో ప్రజల సమస్య లను పరిష్కరించే సత్తా చూపాల్సిన బాధ్యత పాలకులదే. అప్పుడే మన మనుగడకు అర్థం కలుగుతుంది. మన దేశంలో స్టార్టప్ కంపెనీలు మంచి విజయం సాధిస్తున్నా.. యూనికార్న్ కంపెనీల సంఖ్య నానాటికీ పెరుగుతున్నా..ఉపాధి, ఉద్యోగ రంగాల్లో దారుణ పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఇది దేశాన్ని పట్టి పీడిస్తున్న అతిపెద్ద సమస్యగా చూడాలి. మన ఆర్థిక వ్యవస్థ బలపడడానికి స్టార్టప్ కంపెనీలు దోహదపడు తున్నాయని చెప్పుకుంటున్నా..ఉద్యోగ కల్పన మాత్రం కానరావడం లేదు. మనం సాధిస్తున్న అభివృద్ధి ఖచ్చింతంగా పేదలకు చేరాలి. అప్పుడే మనం అభివృద్ధి సాధించినట్లు చెప్పుకోవాలి. దీర్ఘకాలంలో ఉపయోగ పడేలా ఆర్థిక సంస్కరణలు చేపట్టాలి. విధాన నిర్ణయాలు అమలు చేయాలి. ఆర్థిక విజయం ప్రజల జీవితాలను సులభతరం చేసేలా ఉండాలి. దేశాన్ని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టాలంటే చిత్తశు ద్ధి కావాలి. నాయకుల్లో పరివర్తన రావాలి. గంభీరమైన ఉ పన్యాసాలు కాకుండా చిత్తశుద్ధితో పనిచేసే సంకల్పం కావాలి. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చగలిగేలా పనిచేస్తామన్న సంకల్పం రావాలి. ఇన్నేళ్లయినా సామాన్యుల బతుకులు బాగుపడడం లేదు. నాయకులు అభివృద్ధి చెందుతున్నారు. అధికారం అనుభవిస్తున్నారు. కానీ ప్రజల బతుకులు మాత్రం ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యింది. ఈ పరిస్థితి మారాలంటే నాయకుల్లో మార్పు రావాలి. వారి ఆలోచనా ధోరని మారాలి. తామంతా దేశ సేవకోసం అధికారం చేపడు తున్నామన్న ప్రతిజ్ఞ చేసుకోవాలి. ఎందుకంటే నెహ్రూ నుంచి నేటి వరకు మన స్వతంత్ర భారతావనిలో ఎన్నో సవాళ్లు ఎదురయ్యాయి. ఇప్పటికీ ఎదురవుతూనే ఉన్నాయి. ప్రధానంగా ఉగ్రవాదం, నిరుద్యోగం, మాదకద్రవ్యాల వాడకం పెచ్చుమీరాయి. ఉగ్రవాదులు విదేశీ గడ్డపై నుంచి సవాళ్లు విసురు తున్నారు. దేశ విభజనతో ప్రత్యేక దేశంగా ఏర్పడ్డ పాకిస్తాన్ తన కుత్సిత బుద్ధితే తన దేశంలో ఉగ్రవాద ఫ్యాక్టరీని పెట్టి సవాళ్లు విసరుతోంది. దీంతో ఎంతమంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. సరిహద్దుల రక్షణలో జవాన్లు అమరులవుతున్నారు. ఈ సవాళ్లను అధిగమించేలా ప్రజలను చైతన్యం చేసేలా పాలకులు సంకల్పం తీసుకోవాలి. ప్రధానంగా రాజకీయ అవినీతి ప్రజాస్వామ్యానికి పట్టిన చీడగా గుర్తించాలి. పాలకులు ప్రజాస్వామ్యాన్ని ప్రైవేట్ వ్యాపారంగా చూడరాదు. ఇడి కేసులంటే వేధింపులుగా చూపుతూ తమ డొల్లతనాన్ని చాటుకుంటున్నారు. విచారణలను రాజకీయ కక్షలుగా చూపుతున్నారు. నీతులు వల్లించే నేతలంతా అవినీతికి కొమ్ముకాశారు. ఆకలి, దరిద్రం, మందుల కొరత, ఆహారాధాన్యాల ధరలు, ప్రజలను పట్టిపీడిస్తున్నా.. పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా రాజకీయాలు నడుపుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలోని అసలైన శక్తిసామర్థ్యాలను గుర్తించడంలో ప్రపంచానికి భారత్ తోడ్పాటును అందించి సత్తా చాటుతున్న వేళ దేశంలో ఉన్న సమస్యలను గుర్తించాలి. అణగారిన వర్గాలు, పేదలు, అవసరాల్లో ఉన్నవారి పట్ల దయార్ధ్ర హృదయంతో ముందుకు సాగాల్సి ఉంది. ఈ దేశ సంపద ఏ కొందరిదో కాకుండా..అందరిదీ అన్న సంకల్పం చాటాలి. ఆర్థిక సంస్కరణలతోపాటు వినూత్న ప్రజా సంక్షేమ పథకాలతో దేశం ముందడుగు వేస్తోందని చెప్పుకుంటున్న పాలకుల అవి ఏ మేరకు ప్రజలకు మేలు చేస్తున్నాయో విశ్లేషంచుకోవాల్సి ఉంది. సమున్నతంగా ఎదుగు తున్న నూతన భారత్‌ను ప్రపంచం కీర్తిస్తోంది. దీనిని కాదనలేం. కానీ ఇదే సందర్భంలో దేశాన్ని పట్టి పీడుస్తున్న అనేకానేక సమస్యల పై పోరాటంలో పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది.

## సామాజిక వివక్షకు తోడు ఆర్థికంగానూ అణగదొక్కుతున్న అధిపత్య వర్గాలపై చర్యలేవి76 సంవత్సరాల స్వతంత్ర భారతంలోనూ, బతికేందుకే కాదు సచ్చిన తర్వాత పూడ్చేందుకూ.. పోరాటమేనాదలిత రక్షణ యాత్రను జయప్రదం చేయాలని వక్తల పిలుపు



కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ :దేశంలోనే కాదు రాష్ట్రంలో కూడా దళిత, గిరిజనుల పైన, అల్పసంఖ్యాక వర్గాల పైన సామాజిక వివక్షకు తోడు ఆర్థిక వివక్షను కొనసాగిస్తూ ఆధిపత్య వర్గాలు దళితులపై అణచివేతను కొనసాగిస్తున్నాయని సదస్సులో పాల్గొన్న వక్తలు విమర్శించారు.మంగళవారం కర్నూలు నగరంలోని కొత్త బస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్లో కెవిపిఎస్, వ్యకాసం, సిఐటియు, ఆర్ వి ఎస్ సంఘాల ఆధ్వర్యంలో 76 సంవత్సరాల స్వాతంత్ర్యం – దళిత గిరిజనుల అభివృద్ధి పట్ల పాలకుల వైఖరి అనే అంశం పైన సదస్సు నిర్వహించారు. కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ జి కృష్ణ, వ్యకాసం జిల్లా ఉపాధ్యక్షులు కె వెంకట్రాముడు అధ్యక్షతన జరిగిన సదస్సును ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, వ్యకాసం, కెవిపియస్, ఆర్ వి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శులు కె.వి నారాయణ, ఎండి ఆనంద్ బాబు, సి గురు శేఖర్ మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 76 సంవత్సరాలు పూర్తయిన, సంవత్సరానికోసారి ఆగస్టు 15 నాడు సంబరాలు చేసుకోవడం తప్ప, దళిత, గిరిజన, అల్పసంఖ్యాక వర్గాల ప్రజల బతుకుల్లో ఎలాంటి మార్పు లేదన్నారు. స్వతంత్రం వచ్చిన మూడు సంవత్సరాలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వాన రాజ్యాంగాన్ని రాసుకొని 73 సంవత్సరాలుగా అమలు చేస్తూ వస్తున్నప్పటికీ పాలకుల పుణ్యాన నేటికీ అంటరానితనం అలానే కొనసాగుతోందన్నారు. వీటికి తోడు దళిత గిరిజనులపై దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, హత్యాచారాలు నిత్య కృత్యమయ్యాయన్నారు. ఇలాంటి సామాజిక వివక్ష ఒకవైపు అయితే.. పాలకులను అండగా చేసుకున్న ఆధిపత్య వర్గాలు ఎదిగే దళితుల బతుకులపై కాళ్ళు వోపి నిర్దాక్షిణ్యంగా మరోవైపు కాలరాస్తున్నారన్నారు. కేంద్రంలో ఉన్న ప్రభుత్వం, ఉన్న రిజర్వేషన్లకు పాతరేసేలా ప్రభుత్వ రంగాన్నంతా తెగనమ్మి, రిజర్వేషన్లు లేకుండా చేసిందన్నారు. ప్రైవేట్ రంగానికి ప్రోత్సాహలిస్తూనే అక్కడ మాత్రం రిజర్వేషన్లు వర్తించవంటూ దళితులకు ఉపాధి లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 98 డీఎస్సీలో ఉత్తీర్ణత సాధించిన ఉపాధ్యాయులకు రూల్ ఆఫ్ రిజర్వేషన్లు పాటించకుండా కేవలం ఆధిపత్య వర్గాలకే ఉద్యోగాలన్నిటిని కట్టబెట్టిందన్నారు. కొత్తగా కేటాయించిన మెడికల్ కళాశాలల సీట్లలో సైతం రిజర్వేషన్లను ఎత్తేయించి, కోట్లు పెట్టి మెడిసిన్ విద్యను కొనుక్కోమని చెబుతోందన్నారు. ప్రభుత్వం పంచిన ఎకరా రెండు ఎకరాల అసైండ్ భూమిని కూడా, అమ్ముకునేందుకు ఆర్డినెన్స్ ను తీసుకొని వచ్చి అన్యాక్రాంతం చేసుకున్న గద్దల చేతికి తాలాలిస్తోందన్నారు. కులం, మతం, ప్రాంతం, లింగం పేరుతో విభజనలు సృష్టించి, ఆధిపత్య కార్పొరేట్లకు లాభాలు కట్ట పెడుతూ అల్పసంఖ్యాక వర్గాలను మరింత అధమ స్థాయికి నెడుతున్న పాలకవర్గాల చెరనుండి దళిత గిరిజనులను రక్షించేందుకై రాష్ట్రవ్యాప్తంగా దళిత రక్షణ యాత్రను నిర్వహిస్తున్నామన్నారు. అన్ని రకాల సామాజిక శక్తులు ఈ ఉద్యమానికి సహకరించాలని వారు పిలుపునిచ్చారు.సదస్సులో కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు విజయమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు మామిడికాయల రాజు, ఎం భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ చక్రపాణి, ఆర్ రమణ, చిన్న రోశన్న, నాగరాజు, రాజా రమేష్, రామాంజనేయులు, ప్రకాశం, దిలీఫ్, ఆవుల కృష్ణ, వెంకటస్వామి, మదన గోపాల్, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జయమ్మ, శేషాద్రి, వ్యవసాయ కార్మిక సంఘం, సి ఐ టి యు, రైతు సంఘాల మండల కార్యదర్శులు గోపాల్, హుస్సేనయ్య, ఆంజనేయులు తో పాటు మరో వంద మంది పాల్గొన్నారు

# బస్సు యాత్రను జయప్రదం చేయండి సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య

కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ : కేంద్ర రాష్ట్ర అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం అని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య పిలుపునిచ్చారు మంగళవారం నదు స్థానిక సి ఆర్ భవన్ నందు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిథులుగా పాల్గొన్న గిడ్డయ్య మాట్లాడుతూ సమైక్య వ్యవస్థను కాపాడవలసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం సమైక్య వ్యవస్థకు తోట్లు పడుతూ హిందూ మతం ముసుగులో ఓట్లు కొల్లగొట్టాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కర్ణాటకలో జరిగిన ఎన్నికల్లో వారు చేసిన అభివృద్ధి చెప్పుకోలేక కేవలం జై భజరంగబలి అని ఓట్లు వేయాలని చెప్పడం వారి అసమర్ధ పాలనకు నిదర్శనం అన్నారు వారు మతం పేరుతో ఎంత రెచ్చగొట్టిన కర్ణాటక ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని 2024 సార్వత్రిక ఎన్నికల్లో దేశవ్యాప్తంగా బిజెపికి ఇదే గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం తానా అంటే తందానా అంటూ అరాచక పాలన సాగిస్తూ తిరోగమనంలో రాష్ట్రాన్ని నడుపుతున్నారని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి పరిశ్రమలు లేక ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేయక నిరుద్యోగం పెంచి పోషిస్తున్నారు అన్నారు రాష్ట్రంలో ప్రాజెక్టులు పూర్తి చేయక రోడ్లు వేయలేక, రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలని మూతపడే విధంగా వైసిపి ప్రభుత్వం చేస్తూ నిరుద్యోగులు పూర్తిగా మోసం చేస్తున్నారు కావున మతోన్మాద బిజెపి పాలన నుండి దేశాన్ని కాపాడుకుందాం, అరాచక వైసిపి ప్రభుత్వ పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడుకుందాం× అని నినాదంతో సిపిఐ రాష్ట్ర సమితి




ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీన విశాఖపట్నంలో బస్సు యాత్ర ప్రారంభమై సెప్టెంబర్ 8న తిరుపతి నగరంలో ముగుస్తుందని ఈ యాత్రలో అధిక సంఖ్యలో యువకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ మాఫియా, డ్రగ్స్ మాఫియా, ఆగడాలు రోజురోజుకు మితిమీరిపోతున్నాయని వీరి నరికట్టడంలో పాలకులు పూర్తిగా వైపల్యం చెందారని మెడికల్ మాఫియా, డ్రగ్స్ మాఫియా, ఆగడాల జిల్లాలో విపరీతంగా పెరిగిపోయాయని గత వారం రోజులుగా కర్నూల్ లో జరుగుతున్న కొన్ని సంఘటనలే అందుకు నిదర్శనం అన్నారు చాలామంది యువకులు నిరుద్యోగులు డ్రగ్స్ కు బానిసలుగా మరి అనేక సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, డ్రగ్స్ మాఫియా నుండి యువతను రక్షించడం కోసం ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాజీవ్, జిల్లా సహాయ కార్యదర్శిలు బిసన్న, శ్రీరాములు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజు, అనుమేశు, రమేష్ , అంజిత్ గౌడ్, పెద్దయ్య, బాబయ్యా, జాఫర్,చిరంజీవి,గిరి,రమేషు, శరత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బానిస సంకెళ్లు తొలగి 76 సంవత్సరాలైనా భారత దేశంలో ప్రాంతీయ అసమానతలు తొలిగిపోలేదు

### రాయలసీమ సాగునీటి సాధన సమితి.



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :-77 వ స్వాతంత్ర్య వెడుకలను పురష్కరించుకుని నంద్యాల రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యాలయ ఆవరణలో జాతీయజెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సమితి నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధితోనే దేశ సమగ్రాభివృద్ధి ముడిపడిందని కానీ ఆ దిశగా ప్రభుత్వాలు పనిచేయక పోగా తమ రాజకీయ అధిపత్యం కోసం, అధికార పగ్గాల కోసం ప్రాంతీయ అసమానతలు సృష్టించి తమ రాజకీయ లక్ష్యాలను సాధించుకుంటున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికైన ప్రభుత్వాలు ప్రాంతాలన్నింటిని సమాన దృష్టితో చూడకపోవడం వల్లనే నేటికి కొన్ని ప్రాంతాలు అభివృద్ధి నోచుకోకపోతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేశ జాతీయోత్పత్తిలో అగ్రస్థానం వ్యవసాయ రంగానిదేనని, వ్యవసాయ అభివృద్ధి కొరకు ఆయా ప్రాంతలలోని నీటి వనరులను సద్వినియోగంతోనే అభివృద్ధి ఫలాలు అందరికీ చేరుతాయని, కానీ దురదృష్టవశాత్తు నేటి రాజకీయ వ్యవస్థ ఆ దిశగా పయనించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. నేటి ఆధునిక యుగంలో కూడా చాలా ప్రాంతాలు త్రాగునీటి కోసం తీవ్ర కష్టాలను ఎదుర్కొంటున్నాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ సమస్యపై స్పందించి త్రాగు నీరు అందరికీ అందేటట్లుగా ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యాచరణ, త్రాగు, సాగు నీటికోసం ఆయా ప్రాంతాల్లో రిజర్వాయర్ల నిర్మాణం జరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా ప్రభుత్వాలు పని చేసినప్పుడే నిజమైన స్వాతంత్ర్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి, రామచంద్రారెడ్డి, సౌదాగర్ ఖాసీం మియా, ఆంధ్రాబ్యాంక్ విశ్రాంత ఎ.జి.యం.శివనాగిరెడ్డి, నిట్టూరు సుధాకర్ రావు, కొమ్మా శ్రీహరి, షణ్ముఖరావు, భాస్కర్ రెడ్డి, పట్నం రాముడు పాల్గొన్నారు.

## ఆటో నడుపుతూ అనేకమంది స్త్రీలకు ఆదర్శంగా నిలిచిన వీర మహిళ

పెద్దకడబూరు ఆగష్టు15 :n ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలం కంబళదిన్నే యస్సీ కాలనీలో చెందిన బుడిజగ్గుల బోడమ్మ (భర్త) ప్రభాకర్ అమే ఆటో నడుపుతూ అందరని అచార్యానికి గురి చేస్తుంది అమేను కలసి ఆటో నడపాలని ఆలోచన ఏలా వచ్చింది అని అడిగినప్పుడు అమే మాట్లాడుతూరూరల్ డెవలప్మెంట్ సంస్థ వ్యవ స్థాపకులు అయిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి ఆశీస్సులతో వారి తనయుడు మాన్స్ ఫెర్రర్ గారి భార్య స్త్రీల డెవలప్మెంట్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ గారి స్పూర్తితో అమే అడుగుజాడల్లో నడుస్తూ అమే చూపిన మార్గం అమే ఇచ్చిన దైర్యంతో స్త్రీలు అయిన మేము ఎందులో తక్కువ కాదు అని విశాల మేడమ్ ఇచ్చిన ధైర్యంతో నాకు నా మనస్పూర్తిగా నచ్చింది నాకు ఆలోచన వచ్చింది నా భర్త ఒకడే పని చేయడం వలన కుటుంబం గడవడము కష్టంగా ఉండేది అప్పుడు నా భర్తతో నేను నా భర్త మాట్లాడుకొని ఒకడు పని చేసి కుటుంబానికి సరిపోదు అని ఒకరి కష్టంతో కుటుంబం నడవదు అని నాకు అప్పటికే అర్డిటి వారి ఇచ్చిన ధైర్యంతో నా బాధ్యత అని నేను ఈ విధంగా ముందుకు వచ్చాను దీని అంతటకి కారుకుడు అయిన ఎమ్మిగనూరు ఏరియా టీమ్ లీడర్ అయిన ఎ.టి.యల్ సుబ్రహ్మణ్య సార్ గారు స్త్రీలు అంటే ఇంటికి వంటకి పరిమితము కాదు వారు కూడ మహ శక్తులు అని సమాజంలో నిరూపణ చేయాలని అనేక మంది స్త్రీలకు ఆదర్శంగా ఉండాలని దైర్యం నింపుతూ అనేక మంది స్త్రీలు మేము కూడ ముందుకు వస్తాము అనే లాగున చేసి చూపించాలని వారు నన్ను ప్రోత్సహిస్తూ నాకు 3.50.000. వెల రూపాయలతో ఆటో కొని ఇచ్చారు ఒక నెల రోజుల ప్రోత్సహిస్తూ వచ్చారు గనుక నేను అనుకున్నది నేను సాధించి నన్ను నమ్మి నాకు ఇంతగా సహకరము చేసిన అర్డిటి స్త్రీల డైరెక్టర్ విశాల ఫెర్రర్ గారికి వారి కుటుంబానికి అర్డిటి సిబ్బందికి ముఖ్యంగా ఎమ్మిగనూరు ఏరియా టీమ్ లీడర్ అయిన ఎ.టి.యల్. సార్ గారికి అదేవిధంగా ఆదోని రియిజనల్ డైరెక్టర్ రామేశ్వరం మేడమ్ గారికి వారి చేసిన మేలు నా జీవితంలో మరిచి పోను అని చెబుతు ఎంతో సంతోషం వ్యక్త పరిచింది అమే మాటలు విన్న అక్కడ జనం అంతా అర్డిటి పై గాని అర్డిటి చేస్తున్న పనులు గాని చూస్తూన్న మనుష్యులు ఇప్పటి వరకు ఎన్నో సంస్థలు వచ్చాయి ఇలాంటి సేవలు చేసే సంస్థ ఎక్కడ చూడలేదు అని జనాలు అనుకుంటు అర్డిటి అయిన ఫాధర్ విన్సెంట్ ఫెర్రర్ గారికి వారి కుటుంబముకు వారి సిబ్బందికి ఎంతో హృదయ పూర్వకంగా ధన్యవాదాలు తెలియ జేశారు



# స్వాతంత్ర్యము వచ్చిన భారతదేశమా!



## ఇది స్త్రీలను మానభంగాలు చేసే భారతదేశమా,!! : సిపిఐ డిమాండ్

పెద్దకడుబూరు ఆగష్టు15:౧ ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలములో సిపిఐ ఆఫీస్ ముందు 77 వ స్వాతంత్ర దినోత్సవము జరుపుకోవడం జరిగింది జాతీయ జెండా మాబుసాబ్ చేతులమీదుగా ఎగురవేయడం జరిగింది సిపిఐ మం డల కార్యదర్శి వీరేష్ రైతు సంఘం నాయకులు అంజనేయ మాట్లాడుతూ దేశానికి స్వతంత్రము కావలని అనాడుభాగత్ సింగ్‌రాజుగురు సుక్దేవ్ సుభాష్ చంద్రబోస చంద్రశేఖర్ అజాద్ ఇలాంటి మహనీయులు పోరాడి భారతదేశానికి స్వాతంత్రం తీసికొచ్చారు అలాగే,దేశానికి స్వాతంత్రం వచ్చిందని గర్వపడాలా లేక స్త్రీలను మానభంగాలు అత్యాచారాలు రోజు రోజుకు ఎక్కువైపోతాయని గర్వ పడాలా అని సిపిఐ పార్టీ ప్రభుత్వాలను ప్రశ్నించింది గాంధీజీ అనాడు ఆడాది అర్ధరాత్రి నడి రోడ్డుపైన నడచినప్పుడే స్వాతంత్రం వచ్చినట్లు అన్నాడు కాని నేటి దినాలలో ఆడవారిని బట్టలు విప్పి నగ్నంగా ఉరెగిస్థున్నరు దేశానికి మణిపూర్ సంగంటనా చాలా కలవరం రేపుతుంది ఒక స్త్రీని బట్టలు విప్పి అవమానిస్తే భారత మాతను బట్టలు విప్పి అవమానించినట్లని కేంద్రములో బిజెపి ప్రభుత్వానికి తెలియక పోవడం చాలా సిగ్గు చేటు, దేశములో ఎన్ని నేరాలు గోరలు జరిగిన కేంద్ర ప్రభుత్వానికి పట్టనట్టు ఉండటం చాలా సిగ్గు చేటు మణిపూర్ సంఘటన పైన దేశ ప్రధాని నోరు మిదుపక పోవడం చాలా దౌర్భాగ్యం కమ్యునిస్ట్ పార్టీ సిపిఐ గా కేంద్రంలో ఉండే బిజెపి ప్రభుత్వ ఆటలు సగనీయకుండా రోబొయె ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని గద్దేదించి దేశాన్ని కాపాడి భారత దేశ ప్రజలకు కమ్యూనిస్టులుగా అండగా ఉంటామని అలాగే దేశ స్వాతంత్రము కోసము అనాడు కమ్యూనిస్టు కూడా కీలక పత్ర వహించి స్వాతంత్రము కోసం పోరాటం చేసి ప్రాణాలు అర్పించడం జరిగింది దేశ భక్తి అనేది మాటల్లో కాదు ప్రజలను కాపాడే జీవించే హక్కు ఉందని సిపిఐ పార్టీ గా ప్రజలకు పిలునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మా భాష తిక్కన్న డోల్ అనుమంతు భాష వీరేష్ రామాంజనేయులు ప్రణయ్ తేజ్ రాముడు జయరాం తదితరులు పాల్గొన్నారు

# వ్యూహం మార్చిన జగన్

విశాఖపట్టణం, ఆగస్టు 15, వైసీపీ సర్కారుపై ప్రజల అసంతృప్తిని తగ్గించేట్లు సీఎం జగన్ అడుగులు పడుతున్నాయి. కీలక రంగాల్లో వైఫల్యాలున్నా తనదైన శైలిలో మళ్లీ ఆదరించండనే అభ్యర్థనతో ఆయన ప్రసంగాలు ఉంటున్నాయి. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి అనేక వాయిదాలు వేశారు. వారం వారం సమీక్షించారు. ఎన్నికల్లోపు సాధ్యం కాదని గ్రహించారు. తాజాగా నిర్మాణ బాధ్యతలు కేంద్రానివేనని చెప్పారుఎక్కడ నెగ్గాలో కాదు.. ఎక్కడ తగ్గాలో తెలిసినోడిదే రాజ్యం. సరిగ్గా ఇదే కోణంలో సీఎం జగన్?ఎత్తుగడలున్నాయి. కొన్ని నెలల క్రితం ఎవరెన్ని వ్యూహాలు పన్నినా నా వెంట్రుక కూడా పీకలేరంటూ రెచ్చిపోయారు. వెంటనే ఆయన రూటు మార్చేశారు. ఇటీవల సీఎం ప్రసంగాలు ఎంతో పద్ధతిగా.. ప్రజలను ఆలోచింపజేసే విధంగా ఉంటున్నాయి. పోలవరం నిర్మాణం బాధ్యత కేంద్రానిదేనంటూ బీజేపీ ఖాతాలోకి నెట్టేశారు.మరోవైపు పవన్ కల్యాణ్ చేసే ఆరోపణలన్నింటికీ చంద్రబాబు స్క్రిప్ట్?అంటూ వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున ప్రచారం చేస్తున్నారు. ఇప్పటిదాకా వలంటీర్లు, సచివాలయ సిబ్బందిపై సేనాని తీవ్ర ఆరోపణలు చేశారు. దీంతో వాళ్లు రగిలిపోయారు. వైసీపీ వలంటీర్లకు బాసటగా నిలిచింది. చివరకు ప్రభుత్వంపై వలంటీర్లలో ఉన్న అసంతృప్తి సమసిపోయింది. ఇలా జనసేనాని చేసే కొన్ని వ్యాఖ్యలు అధికార పార్టీకే ప్రయోజనకరంగా మారుతున్నాయి.ఇవి కూడా చంద్రబాబు స్క్రిప్ట్ అంటూ బాబు ఖాతాలోకి నెట్టేస్తున్నారు. ఇంకోవైపున సీఎం జగన్ ప్రజల నుంచి సానుభూతి పొందే విధంగా ప్రసంగాల్లో మార్పు చేసుకున్నారు. ఇప్పటిదాకా చేసిన దాంట్లో ఏవైనా లోపాలుంటే క్షమించండి.. సరిదిద్దుకుంటానని ఇటీవల విశాఖలో చెప్పారు.కాషాయ పార్టీ మీద వ్యతిరేకత తగలకూడదని ఆ పార్టీతో వైసీపీకి ఎలాంటి సంబంధాల్లేవంటున్నారు. అంతకన్నా గొప్ప సంగతేంటంటే.. మీ బిడ్డ పాలనలో ఏవైనా లోపాలుంటే క్షమించండి.. సవరించుకుంటానని చెప్పడం ద్వారా ప్రజలను ఆలోచనలో పడేశారు. సీఎం జగన్‌లో వచ్చిన మార్పుపై ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యపోతున్నాయంటూ పలు విశ్లేషణలు తెరమీదకు వస్తున్నాయి.. అవసరమైతే వాళ్ల పేరు పెట్టుకోవచ్చన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు ఇవ్వాల్సింది కేంద్ర సర్కారేనన్నారు. దీంతో రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరాన్ని పూర్తి చేయలేకపోయామన్న అపవాదు నుంచి తెలివిగా బయటపడ్డారు.తొమ్మిదేళ్ల నుంచి కేంద్రంలోని బీజేపీ సర్కారు రాష్ట్ర విభజన హామీలు నెరవేర్చలేదని ప్రజల్లో ఆగ్రహావేశాలు పెల్లుబుకుతున్నాయి. ప్రత్యేక హోదా, కడప ఉక్కు, విశాఖ రైల్వే జోన్, కాకినాడ పెట్రో కారిడార్, రామాయపట్నం మేజర్? పోర్టు, వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్?తరహా ప్యాకేజీ, రాజధాని నిర్మాణానికి నిధులు, విజయవాడ మెట్రోలాంటి అనేక హామీలు నేటికీ నెరవేరలేదు.దీనికితోడు విశాఖ స్టీల్‌ను తెగనమ్ముతామనే ప్రకటనతో ప్రజల్లో బీజేపీ దగా చేసిందనే అభిప్రాయం నెలకొంది. నాలుగేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి తెర వెనుక నుంచి కేంద్రం సహకరిస్తూ వచ్చింది. అదేరీతిలో కేంద్రానికి కూడా రాష్ట్ర సర్కారు సహకరించింది. ఇలా పరస్పరం సహాయ సహకారాలు అందించుకున్నాయి. అయినా బీజేపీతో తమకేం సంబంధం లేదని సీఎం ఉద్ఘాటిస్తున్నారు. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర బీజేపీ నేతలు వైసీపీ సర్కారుపై విమర్శలు చేస్తుంటారు. ఇలా వాళ్లపై వ్యతిరేకత తనను తాకకుండా జాగ్రత్తలు పడుతున్నారు. ఇది జగన్ గ్రాఫ్‌ను అమాంతం పెంచేసింది. ప్రజలను ఆలోచనలో పడేసింది. ఇటీవల పలు సర్వేలు, విశ్లేషణలు సీఎంకు సానుకూలంగా రావడానికి ఇవే అంశాలు దోహదపడినట్లు విశ్లేషకులు చెబుతున్నారు.

# మహానంది మండలంలో ఎగిరిన త్రివర్ణ పతాకం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :మహానంది మండలంలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఎగిరిన త్రివర్ణ పతాకం. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా తాసిల్దార్ ,ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, మహానంది దేవస్థానం కార్యాలయాలతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు పంచాయతీ కార్యాలయం ముందు జాతీయ జెండాను అధికారులు ఎగురవేశారు. పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు స్వాతంత్రం రాకముందు బ్రిటిష్ వారిపై పోరాడిన వీరులు యోధులు వారి చరిత్రలను క్లుప్తంగా వివరించారు. మహానంది క్షేత్రంలో ప్రతి ప్రవేట్ షాప్ పై జెండా ఎగిరేలా ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ షాపు యందు జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ జెండా ఎగురవేసే కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జనార్ధన్ శెట్టి డిప్యూటీ ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో కార్యాలయంలో ఇన్చార్జి ఎంపీడీవో శివ నాగ జ్యోతి మహానంది పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగేంద్రప్రసాద్ మరియు సిబ్బంది పాఠశాలలో ఎంఈఓ రామసుబ్బయ్య దేవస్థాన కార్యాలయంలో ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి చైర్మన్ కే మహేశ్వర్ రెడ్డి సిబ్బంది స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని జెండా ఆవిష్కరించారు.

# ప్రాణాలు తీస్తున్న హార్ట్ ఎటాక్

విజయవాడ, ఆగస్టు 15,వయసుతో సంబంధం లేకుండా ఇటీవల కాలంలో పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందుతున్న విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లోనూ గుండెపోటుతో మృతి చెందుతున్న వారి సంఖ్య తక్కువేం కాదు. యువకులు, స్కూల్ పిల్లల గుండెలు కూడా ఒక్కసారిగా ఆగిపోయి మృత్యువాత పడటం చర్చనీయాంశంగా మారింది. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లోని నంద్యాల జిల్లా బేతంచెర్ల పట్టణంలోని 22 ఏళ్ల యువకుడు స్నేహితులతో క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో ఒక్కాసారగా కుప్పకూలిపోయాడు. నంద్యాల బేతంచెర్ల పట్టణంలోని సంజీవనగర్ కాలనీకి చెందిన మహేంద్ర (22) ఆదివారం మధ్యాహ్నం స్నేహితులతో కలిసి సమీపంలోని ఎల్‌పీజీ సిలిండర్ గోడౌన్ వద్ద క్రికెట్ ఆడటానికి వెళ్లాడు. స్నేహితులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడుతున్న మహేంద్ర ఒక్కసారిగా మైదానంలో కుప్పకూలిపోయాడు. దీంతో స్నేహితులు భయంతో చుట్టుపక్కల వారికి సమాచారం అందించారు. స్థానికులు వెంటనే మహేంద్రను సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మహేంద్రను పరీక్షించి అప్పటికే అతను గుండెపోటుతో మరణించినట్లు ధృవీకరించారు. చేతికందివచ్చిన కొడుకు హఠాత్తుగా దూరమవడంతో తల్లిదండ్రులు కన్నీటి పర్యంతమయ్యారు. నంద్యాల జిల్లాలో ఆదివారం నాడు తన స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో 21 ఏళ్ల లారీ డ్రైవర్ మృతి చెందడం, రెండు రోజుల్లో ఇది రెండో మరణం కావడంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు మరో ఘటనలో 35 ఏళ్ల పెద్దఈరన్న అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతూ గుండె పోటుతో మృతి చెందాడు. బాధితుడు పెద్దఈరన్న కర్నూలు కోసిగి మండలం తిప్పలదొడ్డికి వెళ్తుండగా గుండెపోటుకు గురయ్యాడు. దీంతో వాహనాన్ని రోడ్డుపక్కన ఆపి నేలపై కూర్చున్నాడు. గమనించిన చుట్టుపక్కల వారు ఏం జరిగిందో తెలుసుకునేందుకు ప్రయత్నించగా.. కొద్ది సేపటికే అతను మరణించాడు. అతని వద్ద ఫోన్ ఆధారంగా అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.ఈ ఏడాది ఏప్రిల్ 7వ తేదీన సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో మృత్యువాత పడ్డాడు. ఆంజనేయులు అనే యువకుడు మధ్యాహ్న సమయంలో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతుండగా గుండెపోటుకు గురయ్యాడు. క్రికెట్ అడుతూ ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే స్నేహితులు ఆంజనేయులును సమీపంలోని ఆసుపత్రికి తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మృతి చెందినట్లు వెల్లడించారు. గతంలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో కూడా పదమూడేళ్ల ఏళ్ల బాలిక కూడా గుండెపోటుతో కన్నుమూసిన సంగతి తెలిసిందే..

# వానకాలంలో ఉక్కపోతలు...

గుంటూరు, ఆగస్టు 15,ఈ రోజు దిగువ స్థాయిలోని గాలులు పశ్చిమ / వాయువ్య దిశల నుండి తెలంగాణ రాష్ట్రము వైపుకి వీస్తున్నాయని హైదరాబాద్ లోని వాతావరణ కేంద్రం అధికారులు ఆదివారం (ఆగస్టు 14) ఓ ప్రకటనలో తెలిపారు. రాగల మూడు రోజులు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉంది. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు (తూర్పు, ఈశాన్య జిల్లాలలో) అక్కడక్కడ వచ్చే అవకాశం ఉంది. నగరంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 32 డిగ్రీలు, 24 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 4 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో పశ్చిమ దిశగా వీచే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 32 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 23 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. గాలిలో తేమ 79 శాతంగా నమోదైంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. మరోవైపు కొన్నిచోట్ల నేడు, రేపు తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు ఒకటి రెండు చోట్ల కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. అలాగే గాలులు కూడా స్వల్పంగా వీచే అవకాశం ఉందని వాతావరణ అధికారులు అన్నారు. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ లోనూ నేడు, రేపు అక్కడక్కడ తేలికపాటి చినుకులు ఒకటి లేదా రెండు చోట్ల పడే అవకాశం ఉందని అంచనా వేశారు. కొన్ని ప్రాంతాల్లో గాలులు గంటకు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు. రాయలసీమలో రేపు, ఎల్లుండి తేలికపాటి వర్షాలు ఒకటి రెండు ప్రాంతాల్లో పడే అవకాశం ఉందని వివరించారు. కొన్ని చోట్ల బలమైన గాలులు పలు చోట్ల వీచే అవకాశం ఉందని వెల్లడించారు.ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రాష్ట్రంలో పెరుగుతున్న ఎండ తీవ్రతతో పగటి పూట ఉష్ణోగ్రతలు అధికమవుతున్నాయి. దీనికి ఉక్కపోత కూడా తోడవుతుంది. వాతావరణంలోని మార్పుల వలన ఈ పరిస్థితి నెలకొంది. మామూలుగా అయితే మే నెల నుంచి ఆగష్టు వరకు ఆంధ్రప్రదేశ్ వాతావరణం పై సోలార్ రేడియేషన్ ప్రసరణ ఎక్కువగా ఉంటుంది. అయితే, భూమి ఉపరితలం పైకి వచ్చే సూర్యకిరణాల ప్రసరణ వర్షాకాలంలో ఉండే మేఘాల కారణంగా వేసవితో పోలిస్తే ఎండ తీవ్రత తక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఏపీ పైభాగంలో మేఘాలు తక్కువగా ఏర్పడటంతో సూర్యుడి నుంచి నేరుగా కిరణాలు పడటం వల్ల ఉష్ణోగ్రతలు పెరిగి అసౌకర్యంతో కూడిన వాతావరణం ఉంటుంది. ఈ అధిక ఉష్ణోగ్రత, ఉక్కపోత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.

# తిరుమల నడక దారిలో ఫెన్సింగ్...

తిరుమల, ఆగస్టు 15, తిరుమలలో వన్య మృగాల సంచారంతో టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంది. నడక మార్గంలో ఫోకస్ లైట్లు, ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపింది. 12 ఏళ్ల లోపు పిల్లలను ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే నడక మార్గంలో అనుమతిస్తామని పేర్కొంది.తిరుమలలో వన్య మృగాల సంచారం నేపథ్యంలో టీటీడీ హైలెవల్ కమిటీ సమావేశం అయింది. ఈ సమావేశంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు. కాలినడకన తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. భక్తుల ప్రాణ రక్షణే తమకు ముఖ్యమని టీటీడీ ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి తెలిపారు. అలిపిరి నడక మార్గంలో చిరుతల సంచారంతో కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇకపై ఘాట్ రోడ్డులో జంతువులకు ఆహారం పెట్టేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మెట్ల మార్గంలో చెత్త వేస్తే దుకాణాల యాజమానులపై చర్యలు ఉంటాయాని హెచ్చరించారు. మెట్ల మార్గంలో 30 మీటర్ల దూరం కనపడేలా ఫోకస్ లైట్లతో పాటు 500 ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేస్తామన్నారు. మెట్లమార్గంలో ఫెన్సింగ్ ఏర్పాటుకు టీటీడీ సిద్ధంగా ఉందన్నారు. అటవీశాఖకు ప్రతిపాదనలు పెట్టామని తెలిపారు. కాలినడక మార్గంలో వచ్చే భక్తులను అలర్ట్ చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. నడక మార్గంలో సూచిక బోర్డులు ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించారు. 12 ఏళ్లలోపు పిల్లలను కాలినడక మార్గంలో ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకే అనుమతిస్తామని తెలిపారు. పెద్దలకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. ఘాట్ రోడ్డులో ద్విచక్రవాహనాల రాకపోకలపై ఆంక్షలు విధిస్తున్నట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. దివ్యదర్శనం టోకెన్లు తీసుకున్న భక్తులను కాలినడక మార్గంతో పాటు ఇతర ఏ దారిలో వచ్చినా అనుమతిస్తామన్నారు. కాలినడక మార్గంలో సహాయంగా ఊతకర్ర ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ఉదయం 6 నుంచి సాయంత్రం 6 వరకు ఘాట్ రోడ్డులో ద్విచ్రకవాహనాలు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని టీటీడీ నిర్ణయించింది. నడక మార్గంలో భక్తులను గుంపులుగా పంపాలని నిర్ణయించింది. తిరుమల నడకమార్గంలో వైల్డ్ లైఫ్ అవుట్ పోస్టు ఏర్పాటు చేయనున్నట్లు అటవీ శాఖ అధికారి శాంతిప్రియ పాండే తెలిపారు. ఇవాళ పట్టుబడిన చిరుత డీఎన్ఏ, రక్తం, వెంట్రుకలు నమూనా సేకరించినట్లు తెలిపారు. ఈ నివేదిక ద్వారా చిరుత మనిషిని తిన్నదా? లేదా? అని నిర్ధారిస్తామన్నారు. ఈ నమూనాలను ఐసర్‌కు పంపుతున్నట్లు శాంతిప్రియ వివరించారు.

# ప్రజా సాహిత్యం లో గద్దర్ అమరుడుగా వుంటాడు

కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ :ప్రజల సాహిత్యం వున్నంత వరకు గద్దర్ జీవించి వుంటాడని వక్తలు అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కర్నూల్ లోని సిపిఐ కార్యాలయం లో గద్దర్ సంస్మరణ సభ జరిగింది. ఈ సభలో ప్రజా సంఘాల నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. రైతు కూలీ సంఘం నాయకులు సుంకన్న అధ్యక్షత వహించిన ఈ సంస్మరణ సభలో విరసం బాధ్యులు పాణి, పౌర హక్కుల సంఘం కార్యదర్శి అల్లా బక్ష్, కుల నిర్మూలనా పోరాట సమితి బాధ్యులు సుబ్బరాయుడు గారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జానపద కళారూపాలు, బాణీలను కూర్చి, గొప్ప విప్లవ సాహిత్యాన్ని సృష్టించారని, విప్లవ సాహిత్య ఉద్యమ చుక్కాణిగా గద్దర్ జీవించారని, దేశ వ్యాప్తంగా ఎన్నో కళా సంస్థలను స్థాపించి, విప్లవ, ప్రజా సాహిత్యాన్ని ప్రజలకు అందించారని, విప్లవ, ప్రజా సాహిత్యం వున్నంత కాలం గద్దర్ జీవించి ఉంటారని, సమ సమాజ స్థాపన కోసం, దోపిడీ లేని సమాజం కోసం, ఆధిపత్య భావజాలం లేని సమాజం స్థాపన కోసం జరిగే ఉద్యమా లలో భాగస్వాముల మైనప్పుడే నిజమైన నివాళి ఇచ్చినట్లని పిలుపునిచ్చారు. ఇంకా ఈ నాటి సంస్మరణ సభలో రత్నం ఏసేపు, నాగన్న, భాస్కర రెడ్డి, ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు శ్రీరాములు, ఎస్ డి పి ఐ నాయకులు జహంగీర్ పాల్గొని తమ అభిప్రాయాలు తెలియ జేశారు.రత్నం ఏసేపు.



# వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్ వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ అధినేత్రి షర్మిల జాతీయ జెండాను ఆవిష్కరించారు.షర్మిల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు , భారత పౌరులందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భిన్నత్వంలో ఏకత్వం భారత దేశ గొప్పదనం. ఎన్నో కులాలు, మతాలు , ఎన్నో భాషలు ఇదే భారత దేశ సంపద. కేంద్ర ప్రభుత్వం వైఖరి భిన్నత్వంలో ఏకత్వాన్నికాపాడే విధంగా లేకపోగా డివైడ్ అండ్ రూల్ అనే పద్ధతిలో బ్రిటిష్ వాళ్లు అనుసరించిన విధంగా సాగుతుంది. ఇటీవల మణిపూర్ లో జరిగిన ఘటనలు భరతమాతకే అవమానం. నెలల తరబడి లా అండ్ ఆర్డర్ నశించిపోయింది. పోలీస్ స్టేషన్ ల మీద దాడులు చేసి 3 వేల ఆయుధాలు దోపిడీ చేసి, 6 లక్షల రౌండ్స్ ఆఫ్ ఆమ్యునిషన్స్ దోపిడీ చేసి సామాన్య ప్రజల మధ్య భీభత్సాన్ని సృష్టించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది కాదా ? 60 వేల మంది నిర్వాసితులయ్యారు.. 222 చర్చిలను ధ్వంసం చేశారు.. మహిళలను రేప్ చేశారు.. ఇద్దరు మహిళలను నగ్నంగా పరేడ్ చేశారు.. ఇది భారత దేశం అవమానంతో తలదించుకునే సందర్భం కాదా ? కేంద్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నిస్తున్నాం.. మతం పేరుతో కేంద్రం రాజకీయాలు చేయడం మానేసుకోవాలి... మతం పేరుతో చిచ్చు పెట్టడం ఆ మంటలో చలి కాచుకోవడం బీజేపీ పార్టీకి అలవాటుగా మారింది... కేంద్ర ప్రభుత్వం తీరు మారాలని అన్నారు.

# అక్కా తమ్ముళ్ల మధ్య వార్...

ఒంగోలు, ఆగస్టు 15, అక్కా, తమ్ముళ్ళ మధ్య జరుగుతున్న వార్ ఆ నియోజకవర్గంలో టీడీపీని అట్టడుగుకు నెట్టేస్తోందా? పచ్చ పార్టీలో వరుసకు అక్కా తమ్ముళ్ళయ్యే నేతల తీరుతో అక్కడి కేడర్‌ను అయోమయానికి గురి చేస్తోంది. కత్తులు దూసుకుంటున్న ఆ ఇద్దరి కారణంగా ముచ్చటగా మూడోసారి కూడా ఓడిపోవడం ఖాయమని డిసైడవుతున్నారు. ఇంతకీ ఆ నియోజకవర్గం ఎక్కడుంది? ఆ అక్కా తమ్ముడు ఎవరు?ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఉపాధ్యక్షురాలు పిడితల సాయికల్పనారెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముత్తుమూల అశోక్ రెడ్డిల మధ్య జరుగుతున్న కోల్డ్ వార్ ఆగేలా కనిపించడంలేదు. 2014లో వైయస్సార్సీపి నుంచి గెలుపొంది తర్వాత టిడిపీలో చేరిన అశోక్ రెడ్డిని 2019లో గిద్దలూరు ప్రజలు భారీ తేడాతో తిరస్కరించారు. పిడితల సాయికల్పనరెడ్డికి అశోక్‌రెడ్డి వరుసకు తమ్ముడవుతారు. గిద్దలూరు టీడీపీ ఇన్‌చార్జ్‌గా అశోక్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలకి సాయి కల్పన రెడ్డి దూరంగా వుంటున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణలో అశోక్ రెడ్డి అందరినీ కలుపుకుని వెళ్ళడంలేదని సాయికల్పనా రెడ్డి వర్గం విమర్శిస్తోంది. దీనికి తోడు అశోక్ రెడ్డి కూడా సాయికల్పనా రెడ్డిని ఆహ్వానించడకుండా తనపని తాను చేసుకుపోతున్నారు. నియోజకవర్గంలోని ఇద్దరు నేతల తీరుపై పచ్చ పార్టీలో జోరుగా చర్చ జరుగుతోంది.ఇటీవల చంద్రబాబు గిద్దలూరు వచ్చిన సందర్భంలో కూడా సాయికల్పనా రెడ్డి దూరంగానే వున్నారు. చంద్రబాబు నియోజకవర్గానికి వస్తున్నా నియోజకవర్గ ఇంచార్జ ఆశోక్ బాబు తనను ఆహ్వానించకపోవడంతో సాయికల్పనా రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ముఖ్యనేతలు వెళ్ళి చంద్రబాబు సభకు హాజరుకావాలని కోరినా..సాయికల్పనా రెడ్డి మాత్రం రానని తెగేసిచెప్పారు. అంతటితో ఆగకుండా చంద్రబాబుకు ఆహ్వానం పలుకుతూ తన వర్గం కట్టిన ఫ్లెక్సీలను కూడా తొలగించి వేశారు. దీంతో వీరిద్దరి వ్యవహారశైలి చంద్రబాబును సైతం అసహనానికి గురిచేసింది. వచ్చే ఎన్నికల్లో టికెట్ విషయంపైనే ఇద్దరి మధ్య గ్యాప్ ఏర్పడిందనే చర్చ జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో గిద్దలూరు నుంచి సాయికల్పన లేదా ఆమె తనయుడు అభిషేక్ రెడ్డి బరిలో ఉండాలని పిడతల కుటుంబం భావిస్తోంది.

## కెవిపియస్ జిల్లా కార్యాలయం లో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ : కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యాలయం లో 77వ స్వతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం కర్నూలు నగరం లోని బుధువార పేట లో ఉన్న కెవిపియస్ జిల్లా కార్యాలయం లో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు జాతీయ జండాను ఎగురవేసి 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. కెవిపియస్ జిల్లా ఉపాధ్యక్షులు డి విజయమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి యం డి ఆనంద్ బాబు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో ఉన్న ప్రతి పౌరుడు గర్వంగా తలెత్తుకొని నేను స్వతంత్రుడిని, అని చెప్పుకునే రోజు ఈ రోజేనన్నారు. కానీ పాలకుల పుణ్యాన ఈ 77 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలు నేటికీ హక్కుల కోసం ఆందోళనలు చేయాల్సిన దుర్మార్గమైన పరిస్థితి నెలకొందన్నారు. స్వతంత్ర ఫలాలను బడా బాబులకు దోచిపెట్టే పాలకుల విధానాలకు వ్యతిరేకంగా, 77వ స్వతంత్ర దినాన ప్రతినబూని సమరశీల ఉద్యమాలను నిర్వహిద్దామని ఆయన పిలుపునిచ్చారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు ఎన్ జి కృష్ణ, ఎన్ చక్రపాణి, ప్రకాశం, జయమ్మ, చింటు, అమ్ములు, ప్రదీప్, చరణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో స్వాతంత్ర సమర యోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం

### రవి చంద్రా రెడ్డి మున్సిపల్ కమిషనర్



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :-77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నంద్యాల మున్సిపల్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించిన కమిషనర్ రవి చంద్రా రెడ్డి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్రదినోత్సవంఅనివారుచేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం నంద్యాల మున్సిపాలిటీలో పనిచేస్తున్న అధికారులకు మరియు సిబ్బందికి పట్టణ ప్రజలకు ఉన్నతాధికారులకు 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, కుడా చైర్మన్ శ్రీ.కోట్ల హర్షవర్ధన్ రెడ్డి







కోడుమూరు, ఆగష్టు 15 విభారె న్యూస్ :కోడుమూరు పట్టణంలో పలుచోట్ల నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కూడా చైర్మన్ శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి అనంతరం స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ ప్రసంగించారు. ఏపీ డాక్టర్స్ వింగ్ జనరల్ సెక్రెటరీ ఆదిమూలపు సతీష్ నిర్వహించిన వ్యాసరచన పోటీ కార్యక్రమం లో విద్యార్థులకు శ్రీ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి చేతులమీదుగా బహుమంతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిమూలపు సతీష్ , రఘునాథ్ రెడ్డి , ఎద్దుల మహేశ్వర రెడ్డి , శ్రీనివాస్ రెడ్డి , ఎద్దుల సూర్య రెడ్డి , మల్లారెడ్డి , వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు

## మతోన్మాదులను తరిమి కొట్టడం కోసం మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం కండి : ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప



కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ : దేశంలో బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత మతాల మధ్య కులాల మధ్య చిచ్చు పెడుతూ ప్రజలను విచ్చిన్నం చేస్తున్నారని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జి లలితమ్మ రాష్ట్ర నాయకులు మనోహర్ మాణిక్యం పిలుపునిచ్చారు ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలోని 77వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ ము నెప్ప మాట్లాడుతూ దేశంలో బిజెపి మతోన్మాదం తరిమి కొట్టడం కోసం మరో స్వాతంత్ర పోరాటం సిద్ధం కావాలని స్వాతంత్ర ఉద్యమంలో ఎప్పుడు పాల్గొని బిజెపి ఆర్ఎస్ఎస్ నేడు దేశాన్ని పరిపాలిస్తుందని దేశాన్ని మతం పేరుతో కులం పేరుతో విభజిస్తున్నారని ప్రజలందరూ ఈ పాలకులను తరిమి కొట్టడం కోసం మరో స్వతంత్ర పోరాటం చేయాలని వారు పిలుపునిచ్చారు అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జై లలితమ్మ మాట్లాడుతూ గుజరాత్ లో అల్లర్లు ఏ విధంగా జరుగుతున్నాయో నేడు కూడా మణిపూర్ హర్యానా రాష్ట్రాల్లో మహిళల పైన నగ్నంగా ఊరేగించి అత్యాచారం చేస్తున్నారని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో గాని బయట గాని ఏ ఒక్క నాయకుడు గాని మాట్లాడకపోవడం చాలా బాధాకరమని వారన్నారు అందుకే వచ్చే 2024 ఎన్నికల్లో బిజెపిని ఓడించాలని దేశ ప్రజలంతా ఐక్యమై ఈ దేశంలో ప్రజలకు అవసరమయ్యే పార్టీలని ఎంపిక చేసుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి చంద్రశేఖర్ డిప్యూటీ సెక్రెటరీ రామాంజనేయులు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఆర్ కృష్ణారెడ్డి ఈశ్వర్ రెడ్డి జయరాం రెడ్డి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బిసి రహిమాన్ మల్లన్న కృష్ణ మహమ్మద్ బతుకమ్మ హోటల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పురుషోత్తం రంగనాయకులు నాగేంద్ర అయ్యన్న బువ్వమ్మ హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్న అనుమంతు హనుమన్న లక్ష్మన్న తదితరు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు---- అడిషనల్ ఎస్పి జి .వెంకటరాముడు



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :-77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఘనంగా నిర్వహించిన జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు .ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. వెంకటరాముడు మాట్లాడుతూ ఎందరో స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలం నేడు మనం జరుపుకుంటున్న స్వాతంత్ర దినోత్సవం అని వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకుంటూ ముందున్న భావితరాలకు జాతీయ సమైక్యతను చాటుతూ ఐక్యమత్యంతో ముందుకు సాగాలని తెలియజేశారు. అనంతరం నంద్యాల జిల్లాలోని పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి జిల్లా ప్రజలకు ఉన్నతాధికారులకు 77వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## నంద్యాల మున్సిపాల్టీ యందు ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రం



నంద్యాల మా ప్రతినిధి ఆగస్టు 15 విభారె న్యూస్ :- నంద్యాల మున్సిపాలిటీలో యందు మంగళవారం 77 వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం మున్సిపాల్టీ యందు ఉత్తమ సేవలు అందించిన పది మంది సిబ్బందిని సన్మానించి వారికి ఉత్తమ సేవలు కు గాను ప్రశంషా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి. ఎమ్మెల్సీ ఇసాక్ బాష. మున్సిపల్ ఛైర్ పర్సన్ మాబున్నిసా. కమిషనర్ రవి చంద్రా రెడ్డి. వైస్ చైర్మన్లు . మున్సిపల్ అధికారులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొని సన్మానించారు.

## స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం-డివైఎఫ్ఐ



కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ : కర్నూలు నగరంలోని స్థానిక సుందరయ్య జంక్షన్ లో డివైఎఫ్ఐ న్యూ సిటీ కార్యదర్శి హుస్సేన్ భాష అధ్యక్షతన డివైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి అంజిబాబు జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఆనాటి విద్యార్థులు యువకులు మహిళలు కార్మికులు అయినా భగత్ సింగ్ చంద్రశేఖర్ ఆజాద్ రాజ్ గురు సుఖదేవ్ శివ వర్మ బృందం మరియు కత్తర్ సింగ్ రాంప్రసాద్ బిస్మిల్ ఆనాటి కమ్యూనిస్టులు పోరాడి కాన్పూర్ లాహోర్ కుట్ర కేసులలో ఇరుక్కున్నరూ అనేకమంది సోషలిస్ట్ కాంగ్రెస్ పేరుతో పోరాడిన ఘనమైన చరిత్ర సుభాష్ చంద్రబోస్ ఏర్పాటు చేసిన ఆర్మీ అందులో మహిళలైనా కెప్టెన్ లక్ష్మీ సెహగల్ లాంటివారు మహాత్మా గాంధీ నాయకత్వంలో పోరాడిన చరిత్ర మనందరికీ ఆదర్శం అని తెలిపారు. భారత స్వాతంత్ర పోరాటంలో బ్రిటిష్ వాళ్లకు క్షమాభిక్ష లేక రాసుకున్న మరియు బ్రిటిష్ ప్రభుత్వానికి తొత్తులుగా వ్యవహరించిన చరిత్ర కలిగిన సంఘ్ పరివార్ శక్తులు నేడు అధికారంలో ఉండి దొంగ దేశభక్తి పేరుతో దేశాములో మతం పేరుతో కులం పేరుతో ప్రాంతం పేరుతో రెచ్చగొట్టి మరణ హోమం సృష్టిస్తున్నారని ఆరోపించారు. నాడు సామ్రాజ్య వాదానికి వ్యతిరేకంగా పోరాడి దక్కించుకున్న స్వతంత్ర ఫలాలను నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విదేశీ స్వదేశీ కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం సిగ్గుచేటని తెలిపారు. దేశంలో ఎన్నడూ లేనంత నిరుద్యోగం, మహిళలపై లైంగిక వేధింపులు, హత్యలు, గిరిజనులు దళితులు మైనార్టీలపై దాడులు దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన విద్యా విధానం పేరుతో విద్యని పేద మధ్యతరగతి మహిళలకు గిరిజనులకు దళితులకు వెనుకబడిన వర్గాలకు దూరం చేసే కుట్ర చేస్తున్నారని తెలిపారు. అన్ని రంగాలను ప్రైవేటీకరణ చేసి కోట్లాది విలువ చేసే ఆస్తులను కొద్ది మంది కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టరాన్నరు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని అధికారంలోకి వచ్చిన మోడీ నేడు కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 9 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఒక్క రైల్వేలోనే మూడు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని అందులోనూ సేఫ్టీ డిపార్ట్మెంట్లో 56వేల ఉద్యోగాలు ఖాళీగా ఉండటంవల్ల గోరఖ్పూర్ లాంటి రైల్వే ప్రమాదాలు జరిగి వందల మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. మణిపూర్ లో డబల్ ఇంజన్ సర్కారు స్వాతంత్ర పోరాట యోధుడి మనమరాలును, ఆర్మీ జవాన్ భార్యను బట్టలు ఊడదీసి వేలమంది యువకులు దుర్మార్గంగా నగ్నంగా ర్యాలీ చేస్తే అలాంటి దుర్మార్గమైన ఘటన పైన ప్రధాని స్పందించలేదని అవిశ్వాస తీర్మానం ప్రతిపక్షాలు ప్రవేశపెడితే ఏమాత్రం సిగ్గు శరము లేకుండా అలాంటి ఘటనలకు సైతం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తెలుగుదేశం జనసేన పార్టీలు మద్దతుగా నిలవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. దేశంలోనే యువతి యువకులు విద్యార్థులు ఐక్యమై మత ి మద్దతు ఇస్తున్న పార్టీలను గద్దె దింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శిరీష, స్పోర్ట్స్ కన్వీనర్ శంకర్, నాయకులు విక్రమ్ మహేష్ జిలాని పవన్ సాయి ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యాలయం ఆవరణంలో జాతీయ జెండా ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య





కర్నూలు, ఆగష్టు 15 విభారె న్యూస్ : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యాలయ ఆవరణంలో ఈరోజు ఉదయం 10 గంటలకు 77వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ జెండాను జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య గారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి సిపిఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి గిడ్డయ్య గారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 19 25 సంవత్సరం డిసెంబర్ 25న దేశంలో ఆవిర్భవించిన నాటినుండి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గత రెండు వందల ఏన్లుగా మన దేశాన్ని పరిపాలిస్తున్న బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్న భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు అనేక కుట్ర కేసులను ఎదుర్కొని జైలలో అనేక సంవత్సరాలు జైలు జీవితం గడిపారు మీరట్ . కాన్పూర్ కుట్ర కేసులను ఎదుర్కొని బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారు కమ్యూనిస్టులు ఈనాడు దేశాన్ని పరిపాలిస్తున్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం వారి ఆరాధ్య దైవమైన వీరసావర్కర్ బ్రిటిష్ పాలకుల బూట్లు నాకి పెన్షన్ పొందినటువంటి నీచ చరిత్ర గలిగిన బిజెపి ప్రభుత్వం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఈనాడు దేశభక్తులమని చెప్పుకుంటున్నారు దేశభక్తుల ముసుగులో అనేక రాష్ట్రాలలో మతం పేరుతో కులం పేరుతో మైనారిటీల పైన క్రిస్టియన్ల పైన దళితుల పైన రోజురోజుకు దాడులు పెరిగిపోతున్న ఒకపక్క మణిపూర్ రాష్ట్రం హర్యానా రాష్ట్రం తగలబడుతున్న పట్టించుకోనటువంటి ఈ బిజెపి పాలకులు ఏమనాలో అర్థం కావడం లేదు కావున 77వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మతోన్మాదానికి వ్యతిరేకంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చేసే పోరాటాలలో ప్రజలు కలిసి రావాలని సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించిన సందర్భంగా జిల్లా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కే జగన్నాథం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ ఎస్ మునెప్ప నగర సహాయ కార్యదర్శి మహేష్ చంద్రశేఖర్ విశాలాంధ్ర బ్యూరో ఏపీడబ్ల్యూజే జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు గౌడ్ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు కుమార్ ఖాజా హుస్సేన్ బీసన్న అన్వర్ నల్లన్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు కారుమంచి శీను శ్రీరాములు శరత్ మునుస్వామి బాబయ్య రామచంద్ర కుమార్ రాజా మల్లికార్జున మహిళా నాయకులు అమీనాభి ఇర్మియ గిడ్డారెడ్డి రామాంజి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**